స్ట్రామ్ వాటర్ డ్రైన్ పనుల పరిశీలన



బాక్స్ డ్రైన్ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సబీహ బేగం

అల్లాపూర్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్‌లోని సర్వే నెం.18లోని నాలాకు సంబంధించిన స్ట్రామ్ వాటర్ డ్రైన్ పనులను కార్పొరేటర్ సబీహ బేగం గురువారం పరిశీలించారు. స్ట్రాం వాటర్ డ్రైన్ పనులను రూ.1.28 కోట్ల వ్యయంతో గత నెలలో ప్రారంభించామని కార్పొరేటర్ గుర్తు చేశారు. త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఆమె కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో సయ్యద్‌నజీర్, ఇస్మైల్, లక్ష్మీ, పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

రక్షాబంధన్‌ను పురస్కరించుకుని ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్‌కు బ్రహ్మకుమారి గురువారం ఆయన నివాసంలో రాఖీ కట్టారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ డివిజన్ ప్రజలకు రాఖీ పూర్ణిమ శుభాకాంక్షలు తెలిపారు.

- కూకట్‌పల్లి, ఆంధ్రజ్యోతి



కార్మికులు ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి

- కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు



పారిశుధ్య కార్మికులకు వ్యక్తిగత పరిశుభ్రత కిట్లను పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): ప్రజల కోసం నిత్యం పనిచేస్తున్న జీహెచ్‌ఎంసీ పారిశుధ్య కార్మికులు తమ ఆరోగ్యంపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు అన్నారు. గురువారం కేపీహెచ్‌బీ వార్డు కార్యాలయంలో ఆయన కార్మికులకు వ్యక్తిగత పరిశుభ్రత కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విధుల్లోకి వచ్చే ముందు ఎలా ఉంటారో, పని పూర్తయ్యాక కూడా అంతే శుభ్రంగా ఇంటికి వెళ్లాలన్నారు. కార్మికులు పని చేసేటప్పుడు గ్లౌజ్‌లు ధరించాలని, తమ సేఫ్టీ చూసుకున్న తర్వాతే ఆయా ప్రాంతాల్లో పనులు చేయాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రత కిట్లను వినియోగించుకొని అనారోగ్య సమస్యలు దరిచేరకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఆర్‌పీ శ్రీనివాస్, ఎస్ఎఫ్ఏలు లక్ష్మీపవన్, శివకుమార్, నాయకులు జనగాం సురేష్‌రెడ్డి, రాజేష్ రాయ్, కట్టా నరసింగరావు, మహబూబ్, సాంబశివరావు, పద్మ, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



డ్రైనేజీ పనుల ప్రారంభోత్సవంలో కార్పొరేటర్ పగుడాల శిరీష

ఈడబ్ల్యూఎస్ గృహాల్లో భూగర్భ డ్రైనేజీ పనులు ప్రారంభం

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): కేపీహెచ్‌బీ ఈడబ్ల్యూఎస్ గృహ సముదాయాల్లో భూగర్భ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతున్నట్లు బాలాజీనగర్ డివిజన్ కార్పొరేటర్ పగుడాల శిరీష చెప్పారు. గురువారం ఆమె జలమండలి మేనేజర్ వైష్ణవితో కలిసి డ్రైనేజీ కొత్త పైప్‌లైన్ పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. కాంట్రాక్టర్ సకాలంలో నాణ్యతతో పనులు పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో డివిజన్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు పవన్, దినేష్, మోజేష్, లక్ష్మీరాజ్యం, శ్రీనివాస్‌రెడ్డి, పాతూరి గోపి, స్వప్న తదితరులు ఉన్నారు.

ఫేక్ వర్సిటీలతో జేఎన్‌టీయూ ఎంఓయూలా !

- జర్మన్-జేఎన్‌టీయూ ఎంఓయూలపై వాస్తవాలేమిటో..
- బహిరంగ పర్చాలని వర్సిటీ విద్యార్థి సంఘాల డిమాండ్

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): జర్మనీలోని ఫేక్ యూనివర్సిటీలతో జేఎన్టీయూ ఎంఓయూ కుదుర్చుకుందంటూ అజ్ఞాత వ్యక్తుల నుంచి వర్సిటీ డైరెక్టర్లకు ఈ మెయిల్స్ రావడం క్యాంపస్‌లో గురువారం తీవ్ర కలకలం రేపింది. జర్మనీ ప్రభుత్వ గుర్తింపు లేదని ఆరోపణలు ఎదుర్కొంటున్న రౌట్లింగన్ యూనివర్సిటీతో జేఎన్‌టీయూ ఎంవోయూ కుదుర్చుకోవాల్సిన అవసరమేంటని విద్యార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఎంవోయూల గురించి వస్తున్న ఆరోపణలపై ఉన్నతాధికారులు స్పందించాలని విద్యార్థి సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. రౌట్లింగన్ యూనివర్సిటీతో ఎంఓయూ కోర్సుల్లో ఇటీవల అడ్మిషన్ పొందిన విద్యార్థులు, తల్లిదండ్రులు గురువారం జేఎన్‌టీయూకు వచ్చి పలు సందేహాలను లేవనెత్తారని, వారి అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత ఉపకులపతి కిషన్ కుమార్ రెడ్డిపై ఉందని అన్నారు. వర్సిటీ ఆచార్యులతో పాటు ప్రభుత్వ పెద్దలకు అగంతకుడి నుంచి ఈ-మెయిల్స్ రావడం, రౌట్లింగన్ వర్సిటీ ఫేక్ విద్యాసంస్థ అని ప్రచారం కావడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు భయాందోళనలకు గురవుతున్నారని విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు. ఈ మెయిల్స్‌లోని సమాచారం సరైనది కానిపక్షంలో విశ్వ విద్యాలయంపై తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు విద్యార్థి సంఘాల ప్రతినిధులు రాహుల్ నాయక్, సాగర్, భానుప్రకాష్, ఎర్రవల్లి జగన్, దిలీప్ తదితరులు వీసీ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.

ప్రాజెక్టుల డిజైన్లు సొంతంగా రూపొందించండి

- జీహెచ్‌ఎంసీ కమిషనర్ కర్ణన్

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): ప్రాజెక్టుల డిజైన్లను సొంతంగా రూపొందించండని, ప్రైవేట్ కన్సల్టెంట్లపై ఆధారపడొద్దని జీహెచ్‌ఎంసీ కమిషనర్ కర్ణన్ అధికారులను ఆదేశించారు. గ్రేటర్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన హెచ్-సిటీ, ఎస్ఎన్‌డీపీ ఫేజ్-2 పనులు వేగవంతం చేయాలన్నారు. ఆయా ప్రాజెక్ట్‌లకు సంబంధించిన భూ సేకరణపై సంబంధిత అధికారులతో గురువారం కమిషనర్ సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టుల ప్రస్తుత పురోగతి, భూసేకరణ వ్యయం, యుటిలిటీల మార్పులో సవాళ్లు, క్షేత్రస్థాయి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యల పరిష్కారం, సవాళ్లను అధిగమించేందుకు వారానికి ఒకసారి జోనల్ స్థాయిలో పట్టణ ప్రణాళిక, ఇంజనీరింగ్ అధికారులతో జోనల్ కమిషనర్ల సమీక్షా సమావేశం ఉంటుందన్నారు. ఐఐటీ, ఎన్ఐటీ వంటి ప్రతిష్టాత్మక సంస్థల్లో ప్రత్యేక కోర్సులు చదవి, జీహెచ్‌ఎంసీలో ఇంజనీర్లుగా విధులు నిర్వర్తిస్తోన్న వారిని గుర్తించి ప్రాజెక్టు డిజైన్‌లో భాగస్వాములను చేయాలని చీఫ్ ఇంజనీర్ (అడ్మిన్)ను ఆదేశించారు.



బైకును తోసుకెళ్తున్న దృశ్యం





చెరువును తలపిస్తున్న కూకట్‌పల్లి రోడ్డు

దంచికొట్టిన వాన

కూకట్‌పల్లి జోన్ బృందం: కూకట్‌పల్లి నియోజకవర్గంలో గురువారం సాయంత్రం వర్షం దంచికొట్టింది. లోతట్టు ప్రాంతాలు, రోడ్లు జలమయమయ్యాయి. దీనికి తోడు డ్రైనేజీ మ్యాన్‌హోళ్లు పొంగి మురుగు వర్షం నీటితో కలిసి పలుచోట్ల వరదలా పారింది. రోడ్డుపై భారీగా నీరు చేరడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారుల పాట్లు వర్ణనాతీతం. సైలెన్సర్లలోకి నీరు వెళ్లి బండ్లు మొండికేయడంతో చాలా మంది తోచుకుంటువెళ్లారు. సాయంత్రం సమయంలో వర్షం కురవడంతో స్కూళ్ల నుంచి ఇంటికి వచ్చే విద్యార్థులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.



వర్షపు నీటిలో స్కూటీని తోసుకెళ్తున్న వాహనదారుడు



వాహనదారులకు సూచనలు చేస్తున్న జీహెచ్‌ఎంసీ సిబ్బంది

అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

- శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ

హైదర్‌నగర్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పీఏసీ ఛైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ప్రజలకు సూచించారు. ఆల్విన్‌కాలనీ డివిజన్‌లోని పలు కాలనీల్లో కార్పొరేటర్ వెంకటేష్, ఉపకమిషనర్ గంగాధర్, ఏఎంహెచ్ శ్రీనివాస్‌తో కలిసి జీహెచ్‌ఎంసీ మాన్‌సూన్ స్పెషల్ డ్రైవ్ పనులను ఎమ్మెల్యే గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ, ఇంటెన్సివ్ శానిటేషన్ డ్రైవ్‌లు, యాంటీ లార్వా స్ప్రేయింగ్ ఆపరేషన్లు, సీజనల్ డిసీజ్ నివారణ అంశాలు క్షేత్ర స్థాయిలో అన్ని విభాగాలను సమన్వయం చేసుకుంటూ నిర్వహించాలని సూచించారు. దోమల వృద్ధిని అరికట్టేందుకు డ్రైడే కార్యక్రమాలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రజలందరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. ఎల్లమ్మబండ ప్రధాన రహదారిలోని ఉషముళ్లపూడి రోడ్డు విస్తరణ పనుల్లో వేగం పెంచాలన్నారు. ప్రజలు జీహెచ్‌ఎంసీ సిబ్బందికి సహకరించి చెత్తను తడి, పొడి చెత్తగా వేరు చేసి కార్మికులకు ఇవ్వాలని సూచించారు. వర్షాకాలంలో విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఈఈ గోవర్ధన్‌గౌడ్, ఏఎంఓహెచ్ శ్రీనివాస్, ఏసీపీ జిషాన్, యూబీడీ మేనేజర్ మనోహర్‌రెడ్డి, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ దీపాంకర్‌పాల్, పీఓ రాజశేఖర్, సీఓ ముస్తఫా, ఎస్ఆర్‌పీ నాగేశ్వరనాయక్, డీఈ రమేష్, ఇంజనీరింగ్ విభాగం ఏఈ శ్రావణం, ఎంటమాలజీ ఏఈ తేజశ్రీ, సూపర్‌వైజర్ నర్సింలు, నాయకులు జిల్లా గణేష్, కాశీనాథ్‌యాదవ్, కృష్ణారావు, శ్రీనివాస్, వెంకటేష్‌గౌడ్, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అధికారులతో కలిసి ఆల్విన్‌కాలనీ డివిజన్‌లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

గచ్చిబౌలి, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో జడ్సీ హేమంత్ బొర్కాడేతో కలిసి పారిశుధ్య, ఎంటమాలజీ కార్మికులు, సిబ్బందికి పీపీఈ కిట్లను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పారిశుధ్య కార్మికుల వేతనాలు పెంచడంతో పాటు వారి ఆరోగ్యాలను కాపాడాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి, శేరిలింగంపల్లి ప్రజారోగ్య అధికారి డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు రాజుయాదవ్, సత్యనారాయణ, రంగస్వామి, పారిశుధ్య సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

స్వదేశీ జ్ఞానాన్ని పునాదిగా గుర్తించాలి

- గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

ఉస్మానియా యూనివర్సిటీ, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): స్వదేశీ జ్ఞానాన్ని అనుబంధంగా కాకుండా పునాదిగా గుర్తించాలని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలోని ఇంగ్లిష్, విదేశీ భాషల విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న(ఇఫ్లూ) లో 'స్వదేశీ/గిరిజన సంఘాలు - పరిశోధన పద్ధతులను పునర్నిర్మించడం' అంశంపై మూడు రోజుల అంతర్జాతీయ సదస్సును గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ.. జాతీయ పరిశోధన, విధాన చర్చలలో గిరిజన జ్ఞానం, సంప్రదాయాలు, పర్యావరణ జ్ఞానాన్ని ప్రధాన స్రవంతిలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. బిర్సా ముండా వంటి నాయకుల వారసత్వాన్ని, భారతదేశ సాంస్కృతిక, పర్యావరణ వారసత్వానికి గిరిజన సమాజాల విస్తృత సహకారాన్ని గుర్తించడంలో ప్రభుత్వం జాతీయ గౌరవ్ దివస్ నిర్వహించడాన్ని స్వాగతించారు. ఇఫ్లూ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఎన్.నాగరాజు స్థానిక ప్రపంచ దృక్పథాల విద్యా ప్రాముఖ్యతను, విస్తృత పరిశోధన పర్యావరణ వ్యవస్థలో వారికి స్థలాన్ని సృష్టించాల్సిన అవసరాన్ని వివరించారు. సమావేశంలో సమ్మక్క సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ వై.ఎల్.శ్రీనివాస్, గౌరవ అతిథి ప్రొఫెసర్ దీపక్‌కుమార్ బెహెరా, కీనోట్ స్పీకర్ ప్రొఫెసర్ అమరేశ్వర్ గల్లా, రిజిస్ట్రార్ ఐ/సి ప్రొఫెసర్ హరిప్రసాద్, ప్రొక్టర్ శ్యామ్‌రావు రాథోడ్, స్కూల్ ఆఫ్ లిటరరీ స్టడీస్ డీన్ ప్రొఫెసర్ సోన్సా ఎం సాల్వే, కాన్ఫరెన్స్ కన్వీనర్ డాక్టర్ రాజునాయక్, విద్యావేత్తలు తదితరులు పాల్గొన్నారు.



అవగాహన ఒప్పంద కార్యక్రమంలో మేజర్ జనరల్ అజయ్‌మిశ్రా, బ్రిగేడియర్ రాజీవ్ తదితరులు

మాజీ సైనికులకు నగదు రహిత వైద్య సేవలు

- స్పార్స్ హాస్పీస్, రోటరీ క్లబ్ ఆఫ్ బంజారాహిల్స్‌తో టాసా ఒప్పందం

అల్వాల్, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): తెలంగాణ, ఆంధ్రాసబ్ ఏరియా(టాసా) రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన మాజీ సైనికులకు, వారి కుటుంబసభ్యులకు నగదు రహిత వైద్య సేవలు అందించనున్నారు. స్పార్ష్ హాస్పీస్, రోటరీక్లబ్ ఆఫ్ బంజారాహిల్స్‌తో టాసా ఒప్పందం కుదుర్చుకుంది. గురువారం టాసా ప్రధాన కార్యాలయంలో ఎంవోయూ పత్రాలపై మేజర్ జనరల్ అజయ్ మిశ్రా, బ్రిగేడియర్ రాజీవ్ సంతకాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఎంవోయూతో తెలుగు రాష్ట్రాల్లోని 2,80,749 మందికి పైగా ఉన్న మాజీ సైనికులకు, వారి కుటుంబసభ్యులకు వైద్య ఖర్చుల భారం తగ్గుతుందన్నారు. క్యాన్సర్‌తో బాధపడుతున్న ఎక్స్-సర్వీస్‌మెన్ కంట్రిబ్యూటరీ హెల్త్ స్కీమ్(ఈసీహెచ్ఎస్) లబ్ధిదారులకు నగదు రహిత చికిత్స అందించనున్నట్టు తెలిపారు.

అమృతనగర్ తండావాసులకు
డబుల్ ఇళ్ల కేటాయింపుపై నివేదిక ఇవ్వండి

- అధికారులను ఆదేశించిన కలెక్టర్
- వరద బాధితులను పరామర్శించి ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే

కేపీహెచ్‌బీ కాలనీ, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కల నెరవేరేనా ? అనే శీర్షికతో ఆంధ్రజ్యోతి గురువారం ప్రచురించిన కథనానికి మేడ్చల్- మల్కాజిగిరి కలెక్టర్ మనుచౌదరి స్పందించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఫతేనగర్ డివిజన్ అమృతనగర్ తండా అతలాకుతలమైంది. ఇళ్లలోకి నీరు చేరి దుర్గంధభరితంగా తయారు కావడంతో అక్కడి నివాసితులను జీహెచ్‌ఎంసీ అధికారులు ఖాళీ చేయించి కేపీహెచ్‌బీ 4వ ఫేజ్‌లోని జీహెచ్‌ఎంసీ మల్టీపర్పస్ ఫంక్షన్‌హాల్లో పునరావాసం కల్పించారు. అమృతనగర్ తండాలో 121 కుటుంబాలు ఉండగా.. గతంలో కొందరికి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్‌రూమ్‌లు కేటాయించినా తండాలో ఇళ్లను ఖాళీ చేయలేదు. ప్రభుత్వం ఇల్లు ఇచ్చినా కొందరు పునరావాస కేంద్రంలో ఉండటంతో అక్కడ గొడవలు ప్రారంభమయ్యాయి. ఇలా ఉండగా, ఎమ్మెల్యే వరద బాధితులను కలిసినప్పుడు తమకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించాలని కోరారు. తండా వాసులు డబుల్ బెడ్‌రూం ఇళ్ల కేటాయింపు కోసం ఆశగా ఎదురు చూస్తున్న విషయమై ఆంధ్రజ్యోతి కథనం ప్రచురించింది. ఈ కథనానికి స్పందించిన కలెక్టర్ సంబంధిత జీహెచ్‌ఎంసీ, రెవెన్యూ, హౌసింగ్ అధికారులకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచించిన కైత్లాపూర్‌లో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయింపు గురించి నివేదిక ఇవ్వాలని కోరారు. 56 కుటుంబాలకు గతంలోనే ఇళ్లు కేటాయించగా.. మిగిలిన 65 కుటుంబాల పరిస్థితి గురించి పూర్తి సమాచారం ఇవ్వాలన్నారు. కలెక్టర్ నివేదిక కోరిన వెంటనే కార్పొరేటర్ పండాల సతీష్‌గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే పునరావాస కేంద్రంలో తలదాచుకుంటున్న అమృతనగర్ తండావాసులను కలిశారు. కలెక్టర్ నివేదిక కోరిన విషయాన్ని వివరించారు. మీరు ధైర్యంగా ఉండండి అర్హులైన ప్రతి ఒక్కరికీ సొంతింటి కల నెరవేరుతుందని భరోసా ఇచ్చారు.



వరద బాధితులకు కలెక్టర్ నివేదిక గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

జడ్సీకి ఎమ్మెల్యే కృష్ణారావు లేఖ

కూకట్‌పల్లి: వినాయక చవితి పండుగకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులను కోరారు. ఈ మేరకు వినాయకచవితి, బతుకమ్మ పండుగ ఏర్పాట్లపై ఆయా శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించాలని గురువారం కూకట్‌పల్లి జోనల్ కమిషనర్‌కు ఎమ్మెల్యే లేఖ రాశారు.

పరామర్శ..

బీఆర్ఎస్ మూసాపేట డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్ తండ్రి ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కృష్ణారావు కో ఆర్డినేటర్ సతీష్ ఆరోరాతో కలిసి శ్రీనివాస్ ఇంటికి వెళ్లారు. ఈ సందర్భంగా ధైర్యంగా ఉండాలని శ్రీనివాస్‌కు ఎమ్మెల్యే భరోసానిచ్చారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమాటా 39, వంకాయ 23, బెండకాయ 45, పచ్చిమిర్చి 45, బజ్జిమిర్చి 55, కాకరకాయ 26, బీరకాయ 38, క్యాబేజీ 15, బీన్స్ 60, క్యారెట్ 41, గోబిపువ్వు 20, దొండకాయ 35, చిక్కుడుకాయ 60, గోరు చిక్కుడు 40, బీట్‌రూట్ 23, క్యాప్సికం 47, ఆలుగడ్డ 23, కీర 23, దోసకాయ 18, సొరకాయ 16, పొట్లకాయ 18, కంద 35, ఉల్లిపొరక 40, ఉల్లిగడ్డ 24, మామిడి కాయ 15-20, అరటికాయ 10-11, చామగడ్డ 23, ముల్లంగి 6-8, చిలగడదుంప 35, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 16-20, మునగకాయలు 5-6, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, పైన పేర్కొన్న ధరలు శుక్రవారం ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

మూడేళ్ల నిరీక్షణకు ముగింపు


- ప్రారంభానికి మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ సిద్ధం
- రేపు ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభం

హైదర్‌నగర్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ ఎట్టకేలకు ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. హైదర్‌నగర్ డివిజన్ అడ్డగుట్ట సొసైటీలో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మించి మూడు సంవత్సరాలు అవుతున్నప్పటికీ అనేక కారణాలతో వాయిదా పడుతూ వచ్చిన ఈ హాల్‌ను ఆదివారం పీఏసీ ఛైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, స్థానిక కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్ ప్రారంభించనున్నారు.

సకల వసతులతో ..

కాలనీ వాసులు ఏదైనా శుభకార్యాలు, సమావేశాలు నిర్వహించుకోవాలంటే అనేక ఇబ్బందులకు గురికావాల్సి వస్తోంది. చుట్టుపక్కల ప్రాంతాల్లో ఎక్కడా లేని విధంగా అత్యాధునిక హంగులతో అడ్డగుట్ట సొసైటీలో సుమారు రూ.5.50కోట్లతో సుమారు 8వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ భవనం నిర్మించారు. సెల్లార్‌లో పార్కింగ్‌తో పాటు మొదటి, రెండో అంతస్తులో ఫంక్షన్ హాల్, మూడో అంతస్తులో ఇండోర్ స్టేడియాన్ని ఏర్పాటు చేశారు. లిఫ్ట్ సౌకర్యం సైతం కల్పించారు. శుభకార్యాలతో పాటు ఇండోర్ స్టేడియంలో ఆడుకునే సౌకర్యం కూడా అందుబాటులోకి తీసుకువచ్చారు. దాదాపు పనులు మొత్తం ప్రారంభమై మూడేళ్లు గడిచిన ప్రారంభానికి నోచుకోలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మాణం చేపట్టి పూర్తి చేశారు. అప్పట్లో మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా ప్రారంభిస్తారని హడావిడి చేసిన ప్రారంభం కాలేదు. అనంతరం ఎన్నికలు రావడం, ప్రభుత్వం మారడంతో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ ప్రారంభం వాయిదా పడుతూ వచ్చింది. ప్రస్తుతం ప్రారంభం కానుండడంతో కాలనీ వాసులతో చుట్టు పక్కల వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఎన్నో ఏళ్ల కళ నెరవేరింది



మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ కోసం ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్నాం. మూడేళ్ల తర్వాత ఎమ్మెల్యే గాంధీ చొరవతో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ ప్రజలకు అందుబాటులో రావడం సంతోషంగా ఉంది. ఇది సుమారు 30వేల మందికి ఉపయోగకరంగా ఉంటుంది. చిన్న చిన్న ఫంక్షన్లకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఇండోర్ గేమ్స్ సైతం ఏర్పాటు చేయడంతో ఆడుకునేందుకు. జిమ్‌కు ఉపయోగించుకోవచ్చు. దీని నిర్వహణ బాధ్యతలు కాలనీ అసోయేషన్‌కు అప్పగించాలి.

- వల్లభనేని సుబ్బారావు, వెస్ట్రన్ హిల్స్ అధ్యక్షుడు

ప్రారంభానికి సిద్ధమైన మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్



స్వదేశీ జ్ఞానాన్ని పునాదిగా గుర్తించాలి

●గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ



సదస్సులో మాట్లాడుతున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

ఉస్మానియా యూనివర్సిటీ, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): స్వదేశీ జ్ఞానాన్ని అనుబంధంగా కాకుండా పునాదిగా గుర్తించాలని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలోని ఇంగ్లిష్ విదేశీ భాషల విశ్వవిద్యాలయం(ఇఫ్లూ) లో 'స్వదేశీ/గిరిజన సంఘాలు- పరిశోధన పద్ధతులను పునర్నిర్మించడం' అంశం పై మూడు రోజుల అంతర్జాతీయ సదస్సును గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ.. జాతీయ పరిశోధన, విధాన చర్చలలో గిరిజన జ్ఞానం, సంప్రదాయాలు, పర్యావరణ జ్ఞానాన్ని ప్రధాన స్రవంతిలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. బిర్సా ముండా వంటి నాయకుల వారసత్వాన్ని, భారతదేశ సాంస్కృతిక, పర్యావరణ వారసత్వానికి గిరిజన సమాజాల విస్తృత సహకారాన్ని గుర్తించి ప్రభుత్వం జాతీయ గౌరవ్ దివస్ నిర్వహించడాన్ని స్వాగతించారు. ఇఫ్లూ వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ ఎన్.నాగరాజు స్థానిక ప్రపంచ దృక్పథాల విద్యా ప్రాముఖ్యతను, విస్తృత పరిశోధన పర్యావరణ వ్యవస్థలో వారికి స్థలాన్ని సృష్టించాల్సిన అవసరాన్ని వివరించారు. సమావేశంలో సమ్మక్క సారక్క సెంట్రల్ ట్రైబల్ వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొ. వై.ఎల్.శ్రీనివాస్, గౌరవ అతిథి ప్రొఫెసర్ దీపక్‌కుమార్ బెహెరా, కీనోట్ స్పీకర్ అమరేశ్వర్ గల్లా, ఇన్‌చార్జి రిజిస్ట్రార్ హరిప్రసాద్, ప్రొక్టర్ శ్యామ్ రావు రాథోడ్, స్కూల్ ఆఫ్ లిటరరీ స్టడీస్ డీన్ సోన్బా ఎం సాల్వే, కాన్ఫరెన్స్ కన్వీనర్ రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.



పద్మశాలీ సంఘం సభ్యులతో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ

'పద్మశాలీలు అన్ని రంగాల్లో ముందుండాలి'

షాపూర్‌నగర్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): చేనేత కులస్థులు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఉన్నతస్థితికి చేరుకోవాలని సూరారం కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ ఆకాంక్షించారు. గురువారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా డివిజన్ పరిధిలోని సంజయ్‌గాంధీనగర్‌లోని భక్తమార్కండేయ పద్మశాలీ సంఘం కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్ ఆ సంఘస్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వాతంత్ర్యం సిద్ధించి ఎన్నో సంవత్సరాలు అవుతున్నా నేతన్నల జీవితాల్లో మార్పు రావడంలేదని, పేద నేత కార్మికులను ప్రభుత్వం ఆర్థికంగా ప్రోత్సహించాలని కోరారు.



చేనేత జాతీయ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న గూడ ఐలయ్యగౌడ్

ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

జీడిమెట్ల, ఆగస్టు7 (ఆంధ్రజ్యోతి): ప్రపంచానికి వస్త్రాలను అందించడంలో భారదేశ చేనేత కార్మికులు ప్రధాన పాత్ర పోషిస్తున్నారని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, దళిత సేన ఓబీసీ జాతీయ అధ్యక్షుడు గూడ ఐలయ్యగౌడ్ అన్నారు. జగద్గిరిగుట్టలో గురువారం జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. బీసీలంతా 42 శాతం రిజర్వేషన్ బిల్లు ఆమోదం కోసం ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పద్మశాలీ సంఘం నాయకులు నేతిగోపాల్, వై.బాలరాజు, ఎం.జనార్దన్ పాల్గొన్నారు.

చెరువు ఎఫ్‌టీఎల్‌లో నిర్మించిన భవనాలపై చర్యలు తీసుకోండి

●కొంపల్లి మున్సిపల్ కమిషనర్‌కు బీజేపీ నేతల వినతి

పేట్‌బషీరాబాద్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఫాక్స్ సాగర్ చెరువు ఎఫ్‌టీఎల్ సర్వే నంబర్లు 151,179ల్లో దాదాపు 3800 గజాల పైచిలుకు స్థలంలో తప్పుడు పత్రాలు, అక్రమ అనుమతులతో నిర్మించిన భారీ భవనంపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డికి నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ బీజేపీ మాజీ అధ్యక్షుడు ఆకుల సతీష్ బృందం గురువారం వినతిపత్రం అందజేసింది. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ సర్వే నెంబరు 151,179ల్లో ప్లాట్ నెంబర్ 504,505లు కొంపల్లి గ్రామంలోని ఫాక్స్ సాగర్ చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో ఉన్నాయని, గత ప్రభుత్వ హయాంలో తప్పుడు పత్రాలతో నిర్మాణానికి అనుమతులు పొందారని ఆరోపించారు. వినతిపత్రం అందజేసిన వారిలో అరుణ్‌రావు, చందూ, ఈశ్వర్‌రెడ్డి, మాధవరావు పాల్గొన్నారు.



మాట్లాడతున్న కమిషనర్ కర్ణన్

ప్రాజెక్టుల డిజైన్లు సొంతంగా రూపొందించండి

●జీహెచ్‌ఎంసీ కమిషనర్ కర్ణన్

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): ప్రాజెక్టుల డిజైన్లను సొంతంగా రూపొందించండని, ప్రైవేట్ కన్సల్టెంట్లపై ఆధారపడొద్దని జీహెచ్‌ఎంసీ కమిషనర్ కర్ణన్ అధికారులను ఆదేశించారు. గ్రేటర్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన హెచ్-సిటీ, ఎస్ఎన్‌డీపీ ఫేజ్-2 పనులు వేగవంతం చేయాలన్నారు. ఆయా ప్రాజెక్టులకు సంబంధించిన భూ సేకరణపై సంబంధిత అధికారులతో గురువారం కమిషనర్ సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టుల ప్రస్తుత పురోగతి, భూసేకరణ వ్యయం, యుటిలిటీల మార్పులో సవాళ్లు, క్షేత్రస్థాయి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యల పరిష్కారం, సవాళ్లను అధిగమించేందుకు వారానికి ఒకసారి జోనల్ స్థాయిలో పట్టణ ప్రణాళిక, ఇంజనీరింగ్ అధికారులతో జోనల్ కమిషనర్ల సమీక్షా సమావేశం ఉంటుందన్నారు. ఐఐటీ, ఎన్ఐటీ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థల్లో ప్రత్యేక కోర్సులు చదవి, జీహెచ్‌ఎంసీలో ఇంజనీర్లుగా విధులు నిర్వర్తిస్తోన్న వారిని గుర్తించి ప్రాజెక్టు డిజైన్‌లో భాగస్వాములను చేయాలని చీఫ్ ఇంజనీర్ (అడ్మిన్)ను ఆదేశించారు.

ట్రాఫిక్ రూల్స్ పాటించి ప్రమాదాలను నివారించాలి

●జీడిమెట్ల ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్‌రావు

జీడిమెట్ల,ఆగస్టు7 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్‌ను పాటించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూడాలని జీడిమెట్ల ట్రాఫిక్ సీఐ శ్రీనివాస్‌రావు అన్నారు. జీడిమెట్ల డిపోలో ఆర్టీసీ డ్రైవర్లకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరైన సీఐ శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ, కొందరు డ్రైవర్లు బస్సులను బస్‌బేలలో ఆపకుండా నడి రోడ్డుపై ఆపుతున్నారని, దీంతో బస్సు ఎక్కేందుకు ప్రయాణికులు ఇబ్బంది పడటమే కాకుండా ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోందన్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద ఫ్రీలెఫ్ట్ విధానాన్ని పాటించాలని, జీబ్రా లైన్స్ వద్ద పాదచారులను గుర్తించి జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని సూచించారు కార్యక్రమంలో జీడిమెట్ల డిపో మేనేజర్ కె.ఆంజనేయులు, ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు.



హెచ్ఏఎల్ రాఘవేంద్రకాలనీలో వరద ప్రవాహం



చెరువును తలపిస్తున్న వాజ్‌పాయినగర్ రోడ్డు



సంజీవయ్యనగర్ మురుగు నీటిలోంచి వెళ్తున్న మహిళలు

భారీ వర్షం ..
రోడ్లు జలమయం

పలుచోట్ల ట్రాఫిక్ జామ్ ● రోడ్లను ముంచెత్తిన మురుగు



బాపూనగర్‌లో పొంగుతున్న మ్యాన్‌హోల్

కుత్బుల్లాపూర్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని చింతల్, షాపూర్‌నగర్, సుచిత్ర, జగద్గిరిగుట్ట, గాజులరామారం, కొంపల్లి తదితర ప్రాంతాల్లో గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. సాయంత్రం 3.40 గంట నుంచి అర గంటకు పైగా కురిసిన భారీ వానతో అంతర్గత రహదారులు జలమయమయ్యాయి. పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ జామైంది. వరద నీటితో పాటు డ్రైనేజీలు పొంగి మురుగంతా రోడ్లపై పారడంతో దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. పాఠశాలలు వదిలే సమయంలో వర్షం పడటంతో ఇళ్లకు చేరుకొనేందుకు విద్యార్థులు నానా అవస్థలు పడ్డారు. వర్షం కురిసిన ప్రతిసారీ వరద రావడం, ఇబ్బందులు పడడం పరిపాటిగా మారిందని, వరద నీటి తరలింపునకు శాశ్వత పరిష్కారం చూపాలని అధికారులను ప్రజలు వేడుకుంటున్నారు.

గోదారి హోమ్స్ చౌరస్తాలో నిత్యం ట్రాఫిక్ జామ్



రోడ్డుపై నిలిచి పోయిన వాహనాలు

పేట్‌బషీరాబాద్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : నిత్యం ప్రధాన రహదారిలో ట్రాఫిక్ జామ్. జీడిమెట్ల డివిజన్‌లోని సుచిత్ర నుంచి కుత్బుల్లాపూర్ గ్రామానికి వచ్చే మార్గం మధ్యలోని గోదారి హోమ్స్ చౌరస్తాలో వచ్చి పోయే వాహనాలతో ఉదయం, సాయంత్రం ట్రాఫిక్ జామ్ అవుతోంది. ఇక వర్షం వస్తే పరిస్థితి మరింత దారుణంగా ఉంటోంది. గురువారం కురిసిన వర్షానికి ఈ ప్రాంతం భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. సుచిత్ర నుంచి గోదారి హోమ్స్ చౌరస్తా వరకు రావడానికి దాదాపు 20 నిమిషాల సమయం పట్టిందని వాహనదారులు వాపోయారు. ట్రాఫిక్ జామ్ అయినప్పుడు రహదారికి ఇరువైపులా ఉన్న కాలనీల వాసులు రోడ్డు దాటడానికి నరక యాతన పడుతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి ఈ ప్రాంతంలో ట్రాఫిక్ జామ్ కాకుండా చూడాలని వాహనదారులు కోరుతున్నారు.



రాఖీ కట్టించుకున్న పోలీసులతో మహిళా నాయకులు

పోలీసులకు మహిళా మోర్చా రాఖీలు

పేట్‌బషీరాబాద్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : బీజేపీ కేంద్ర నాయకత్వం పిలుపు మేరకు ప్రతీ సంవత్సరం మహిళా మోర్చా ఆధ్వర్యంలో రాఖీ పౌర్ణమి వేడుకలు జరుపుకుంటున్నారు. ఇందులో భాగంగానే గురువారం పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఏసీపీ బాలగంగిరెడ్డి, సీఐ విజయ్ వర్ధన్, సిబ్బందికి బీజేపీ మహిళా నాయకులు రాఖీ కట్టి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కొంపల్లి మున్సిపల్ కమిషనర్ కృష్ణారెడ్డితో పాటు సిబ్బందికి రాఖీ కట్టి, మిఠాయిలు తినిపించారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా మోర్చా అధికార ప్రతినిధి సరితారావు, మాజీ కౌన్సిలర్ సరస్వతి, మాధురి, దుర్గ, భారతి, సరస్వతి, నవనీత పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి ఎల్‌ఓసీల పంపిణీ



లబ్ధిదారులకు ఎల్ఓసీలను అందజేస్తున్న కొలన్ హన్మంత్‌రెడ్డి

దుండిగల్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురికి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన ఎల్ఓసీలను కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి గురువారం అందజేశారు. బాచుపల్లి నివాసి దుడ్డు నర్సింగరావుకు రూ.30 వేలు, జగద్గిరిగుట్టకు చెందిన సర్వేపల్లి పద్మకు రూ.60 వేలు, బాచుపల్లికి చెందిన పద్మజకు రూ.60 వేలు, సుచిత్ర నివాసి నారెడ్ల మధుసూదన్‌రెడ్డికి రూ.60 వేలు, బాచుపల్లి వాసి దామోదర్‌కు రూ.20 వేలు మంత్రి శ్రీధర్ బాబు సిఫార్సుతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూ రయ్యాయని హన్మంత్ రెడ్డి తెలిపారు.



మురుగు సమస్య పరిష్కారం కోసం నూతన రోడ్డును నిర్మిస్తున్న అధికారులు

మురుగు సమస్యకు పరిష్కారం

గాజులరామారం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : దుర్వాసన వస్తున్నా పట్టించుకోరా?' అనే శీర్షికతో మే 29న ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. గాజులరామారం చౌరస్తా నుంచి షాపూర్‌నగర్‌కు వెళ్లే ప్రధాన రోడ్డు సమీపంలో వీఎస్ఆర్ అపార్టుమెంట్ వద్ద మురుగు నీరు నిలుస్తుండటంతో గత కొన్నేళ్లుగా వాహనదారులు, గాజులరామారం గ్రామస్థులు, అపార్టుమెంట్‌వాసులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. ఆంధ్రజ్యోతి కథనంతో స్పందించిన అధికారులు వర్షపు నీరు, మురుగు నీరు నిల్వకుండా రోడ్డును తవ్వి నూతన రోడ్డును నిర్మిస్తున్నారు. దీంతో స్థానికులు ఆంధ్ర జ్యోతికి ధన్యవాదాలు తెలిపారు.

గుంతలు పడ్డ రోడ్లకు మరమ్మతు

పేట్‌బషీరాబాద్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : ప్రజల సౌకర్యార్థం రోడ్డు గుంతలను పూడుస్తున్నట్లు కమిషనర్ ఎ.కృష్ణారెడ్డి అన్నారు. కొంపల్లి పురపాలక సంఘం పరిధిలోని జయభేరి పార్కు, శ్రీనివాస్‌నగర్ కాలనీ తదితర ప్రాంతాల్లోని రోడ్లన్నీ గుంతలమయంగా మారాయని, మరమ్మతులు చేపట్టాలని ఆయా కాలనీల ప్రజల కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు. దీంతో రూ.5 లక్షల మున్సిపల్ నిధులతో ఆ ప్రాంతాల్లోని గుంతలను పూడ్చేందుకు గురువారం పనులు మొదలు పెట్టారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.


హిందూ శ్మశానవాటికకు భూమి కేటాయింపుపై బీజేపీ హర్షం

దుండిగల్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): బీజేపీ సుదీర్ఘ పోరాటం ఫలితంగా గతంలో హిందువులకు ప్రభుత్వం కేటాయించిన 3.20 ఎకరాల్లో ప్రస్తుతం 1.20 ఎకరాల భూమిని హిందూ శ్మశాన వాటికకు జిల్లా కలెక్టర్ కేటాయించారని, ఇందుకు సంబంధించిన ప్రొసీడింగ్స్‌ను నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌కు కలెక్టర్ పంపారని నిజాంపేట బీజేపీ అధ్యక్షుడు భిక్షపతియాదవ్, ప్రగతినగర్ అధ్యక్షుడు నరేంద్రచౌదరి, బాచుపల్లి అధ్యక్షుడు ప్రసాద్‌రాజు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 2017లో బాచుపల్లి మండలంగా ఏర్పడిన సమయంలో 10 ఎకరాల ప్రభుత్వ భూమిని మూడు గ్రామాలకు హిందూ శ్మశాన వాటికల కోసం కేటాయించారన్నారు. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి 2023లో ఈ భూమిని ప్రభుత్వం మూడు మతాల వారి శ్మశాన వాటికల కోసం 3.20 గుంటల చొప్పున కేటాయిస్తూ జీవోలో మార్పు చేశారన్నారు. అయితే, అప్పటి నుంచి హిందూ శ్మశాన వాటిక కోసం భూమిని అప్పగించలేదని, హిందూ సనాతన కల్చరల్ అసోసియేషన్, హిందూ సంఘాల కృషితో ఇప్పుడు సాధ్యమైందన్నారు. జిల్లా కలెక్టర్‌కు, బాచుపల్లి తహసీల్దార్ కు,నిజాంపేట కమిషనర్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు.

'బూత్ స్థాయిలో బీజేపీని పటిష్ఠం చేయాలి'

పేట్‌బషీరాబాద్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : బీజేపీని బూత్ స్థాయిలో పటిష్ఠం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి అన్నారు. దూలపల్లిలోని అయ్యప్ప కాలనీ, ఎన్టీఆర్ విగ్రహం వద్ద గురువారం చాయ్‌పే చర్చ కార్యక్రమాన్ని బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు సతీష్ సాగర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి విఘ్నేష్ ముఖ్య అతిథులుగా హాజరై కార్యకర్తలకు, నాయకులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు అశోక్, అసెంబ్లీ కో-కన్వీనర్, శివాజీ రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఖాళీ స్థలానికి హైడ్రా ఫెన్సింగ్



ఫెన్సింగ్ పనులు చేయిస్తున్న హైడ్రా అధికారులు

కుత్బుల్లాపూర్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ మండల పరిధిలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం హైడ్రా అధికారులు కసరత్తు ప్రారంభించారు. ఎక్కడెక్కడ ప్రభుత్వ స్థలాలున్నాయో గుర్తించే పనులను ప్రారంభించిన అధికారులు ఆయా స్థలాల చుట్టూ ప్రహరీలు నిర్మించి ఆక్రమణలకు గురి కాకుండా ప్రత్యేక ప్రణాళికతో ముందుకెళ్తున్నారు. ఇందులో భాగంగా కుత్బుల్లాపూర్ మండలం చింతల్ డివిజన్ పరిధి భగత్‌సింగ్‌నగర్‌లో సర్వే నంబర్ 155లో కాలనీ వ్యవస్థాపకుడు పెంచల్‌రెడ్డి విగ్రహం సమీపంలో ఖాళీగా ఉన్న 1900 గజాల స్థలాన్ని గుర్తించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశాల మేరకు సీఐలు నరేష్, మల్లేశ్వర్‌లు తమ సిబ్బందితో గురువారం ఉదయం భగత్‌సింగ్‌నగర్‌కు చేరుకున్నారు. ఎవ్వరూ పనులను అడ్డగించకుండా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఖాళీ స్థలంలో ఉన్న పిచ్చిమొక్కలను ఎక్సకవేటర్‌సహాయంతో తొలగించి ఫెన్సింగ్ పనులు మొదలు పెట్టారు. శుక్రవారంతో ఈ పనులు పూర్తవుతాయని అధికారులు తెలిపారు.ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్తున్నామని అధికారులు తెలిపారు. పిల్లలు ఆడుకునేందుకు వీలుగా ఈ స్థలాన్ని తయారు చేస్తామని అధికారులు చెప్పారు.



సూరారంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వివేకానంద్

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్‌కు కంప్యూటర్ పరిజ్ఞానం కీలకం: ఎమ్మెల్యే

షాపూర్‌నగర్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు తమ భవిష్యత్‌ను ఉజ్వలంగా తీర్చిదిద్దుకొనేందుకు కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో అవసరమని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. గురువారం సూరారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన అత్యాధునిక కంప్యూటర్ ల్యాబ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఈ కంప్యూటర్ ల్యాబ్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని భవిష్యత్‌లో ఉన్నత స్థితికి చేరే విధంగా ఉపాధ్యాయులు వారికి కంప్యూటర్ పరిజ్ఞానాన్ని అందించాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యన్నారాయణ, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ మన్నె రాజు, మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్, నాయకులు బాలేష్, శ్రీను పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా..

జీడిమెట్ల,ఆగస్టు7(ఆంధ్రజ్యోతి): మౌలిక వసతుల కల్పనలో కుత్బుల్లాపూర్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. జగద్గిరిగుట్ట డివిజన్ బీరప్పనగర్ ఆలయం రోడ్డులో రూ. 25 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీరోడ్డు పనులకు గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత 12 ఏళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేశామన్నారు. రాబోయే రోజుల్లో కూడా మరింత అభివృద్ధి చేస్తానన్నారు. అనంతరం బీరప్పనగర్‌లోని పోచమ్మ ఆలయ పునర్నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డి, కృష్ణాగౌడ్,ఆర్.అశోక్, పాపిరెడ్డి, మెట్ల శ్రీను పాల్గొన్నారు.

'ఆరోగ్యశ్రీ' సాధన దినోత్సవం

గాజులరామారం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమే ఆరోగ్యశ్రీ పథకమని మేడ్చల్ జిల్లా ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జ్ సూరిపాక వాసుదేవరావు అన్నారు. ఎమ్మార్పీఎస్ నాయకుడు రాసమల్ల యాదగిరి ఆధ్వర్యంలో గురువారం కుత్బుల్లాపూర్ మండల కార్యాలయ ఆవరణలో ఆరోగ్యశ్రీ సాధన దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుండె జబ్బులతో చిన్నపిల్లలు అనేక మంది చనిపోయారని, ఆరోగ్యశ్రీ పథకం వచ్చాక ఎంతోమంది చిన్నారులకు గుండె ఆపరేషన్లు జరిగాయన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్, మురళి, వెంకటేష్, మహేష్, నాగమణి, శివశంకర్, నర్సింగరావు, స్వరూపా పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని హైడ్రాకు ఫిర్యాదు చేసిన వ్యక్తిపై దాడి

జీడిమెట్ల, ఆగస్టు7 (ఆంధ్రజ్యోతి): చింతల్ భగత్‌సింగ్‌నగర్‌లోని ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని హైడ్రాకు ఫిర్యాదు చేసిన వ్యక్తికిపై కొందరు దాడి చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భగత్‌సింగ్‌నగర్ సర్వే నెంబర్ 155లో ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురవుతోందని, పరిరక్షించాలని అల్లాభక్షు అనే వ్యక్తి హైడ్రాకు ఫిర్యాదు చేశాడు. హైడ్రా అధికారులు ప్రభుత్వ భూమి చుట్టూ కంచె నిర్మించడానికి వచ్చారు. దీంతో స్థానికులు కొండల శ్రీధర్‌రావు, బాలు అనే వ్యక్తులు 20 మందితో వచ్చి అల్లాభక్షుపై దాడి చేశారు. తనపై దాడిచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితుడు జీడిమెట్ల పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మాజీ సైనికులకు నగదు రహిత వైద్య సేవలు

●స్పార్ష్ హోస్పీస్, రోటరీ క్లబ్ ఆఫ్ బంజారాహిల్స్‌తో టాసా ఒప్పందం



అవగాహన ఒప్పంద కార్యక్రమంలో మేజర్ జనరల్ అజయ్‌మిశ్రా, బ్రిగేడియర్ రాజీవ్ తదితరులు

అల్వాల్, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): తెలంగాణ, ఆంధ్రాసబ్ ఏరియా(టాసా) రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన మాజీ సైనికులకు, వారి కుటుంబసభ్యులకు నగదు రహిత వైద్య సేవలు అందించనున్నారు. స్పార్ష్ హోస్పీస్, రోటరీక్లబ్ ఆఫ్ బంజారాహిల్స్‌తో టాసా ఒప్పందం కుదుర్చుకుంది. గురువారం టాసా ప్రధాన కార్యాలయంలో ఎంవోయూ పత్రాలపై మేజర్ జనరల్ అజయ్‌మిశ్రా, బ్రిగేడియర్ రాజీవ్ సంతకాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఎంవోయూతో తెలుగు రాష్ట్రాల్లోని 2,80,749 మందికి పైగా ఉన్న మాజీ సైనికులకు, వారి కుటుంబసభ్యులకు వైద్య ఖర్చుల భారం తగ్గుతుందన్నారు. క్యాన్సర్‌తో బాధపడుతున్న ఎక్స్‌సర్వీస్‌మెన్ కంట్రిబ్యూటరీ హెల్త్ స్కీమ్(ఈసీహెచ్ఎస్) లబ్ధిదారులకు నగదు రహిత చికిత్స అందించనున్నట్లు తెలిపారు.

ఆర్థిక ఇబ్బందులతో యువకుడి మృతి



భగవాన్ (ఫైల్)

పేట్‌బషీరాబాద్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఓ యువకుడు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పేట్‌బషీరాబాద్ ఎస్ఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. కొంపల్లి శ్రీనివాస్‌నగర్ కాలనీ, చంద్రా రెసిడెన్సీలో నివాసం ఉంటున్న తిరుమలశెట్టి ప్రసాద్ కుమారుడు భగవాన్ (27) ఈవెంట్స్ నిర్వహించేవాడు. స్థానికంగా అప్పులు చేశాడు. తండ్రికి ఈ విషయం తెలియడంతో భగవాన్ తమ ఇంటి నుంచి వెళ్లిపోయాడు. కుత్బుల్లాపూర్ ఎంఎన్‌రెడ్డినగర్‌లో ఓ యువతితో కలిసి ఉంటూ ఈవెంట్స్ చేసుకుంటూ ఆన్‌లైన్‌లో గేమ్స్ ఆడేవాడు. యువతి తన స్వగ్రామానికి వెళ్లగా ఒంటిరిగా ఉంటున్న భగవాన్ అప్పులిచ్చిన వారు తిరిగి చెల్లించమని అడగడంతో రూమ్‌లు మార్చుకుంటూ ఉంటున్నాడు. ఇలా ఉండగా, అప్పులు ఎక్కువగా ఉన్నాయని నోట్ రాసి రూమ్‌లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇది గమనించిన స్థానికులు పేట్‌బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటనా స్థలానికి చేరుకొని పోలీసులు మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించి, తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



మార్కెట్‌లో విరాళాలు సేకరిస్తున్న సీఐటీయూ నాయకులు

క్యూబాకు సంఘీభావంగా విరాళాల సేకరణ

షాపూర్‌నగర్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి) : అమెరికా నిర్బంధానికి వ్యతిరేకంగా పోరాడుతున్న క్యూబా ప్రజలకు అండగా ఉందామని, క్యూబాకు సంఘీభావంగా విరాళాలు ఇవ్వాలని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ పిలుపునిచ్చారు. గురువారం సూరారం డివిజన్ షాపూర్ నగర్‌లోని మార్కెట్‌లో క్యూబా ప్రజలకు సంఘీభావంగా చేపట్టిన విరాళాల సేకరణ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా భాస్కర్, సీఐటీయూ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఎర్ర అశోక్‌లు మాట్లాడుతూ, అమెరికాకు 90 మైళ్ల దూరంలో ఉన్న చిన్న ద్వీపం క్యూబా రూ.1.15 కోట్ల మంది జనాభాతో 1959లో సోషలిస్టు దేశంగా అవతరించిందన్నారు. గత 60 యేండ్లుగా అమెరికా దాష్టీకాన్ని ఎదురించి నిలబడుతున్న క్యూబాపై అమెరికా ఆంక్షలు విధించడం ద్వారా అక్కడి ప్రజల స్ఫూర్తిని దెబ్బతీయాలని చూస్తోందని అన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జీడిమెట్ల క్లస్టర్ అధ్యక్ష, కార్యదర్శులు పసుల అంజయ్య, రమేష్, కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్, నాయకులు కృష్ణ, కలీల్, తదితరులు పాల్గొన్నారు.



కేటీఆర్‌తో సమావేశమైన బీఆర్ఎస్ శేరిలింగంపల్లి నాయకులు

కేటీఆర్‌తో బీఆర్ఎస్ శేరిలింగంపల్లి నాయకుల సమావేశం

రాయదుర్గం, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను శేరిలింగంపల్లి నియోజకవర్గ పార్టీ నాయకులు నందినగర్‌లోని ఆయన నివాసంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లిలో బీఆర్ఎస్ పార్టీ నాయకుల బలోపేతంపై చర్చించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ, పార్టీ నాయకులకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని హామీనిచ్చారు. ప్రతి నాయకుడు కష్టపడి పనిచేసినప్పుడే పార్టీకి పూర్వ వైభవం వస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ బెదిరింపులకు భయపడొద్దని, ధైర్యంగా ఉండాలని కేటీఆర్ నాయకులకు సూచించారు. వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కాలనీవాసులతో మాట్లాడుతున్న విద్యుత్ ఈఈ కామేష్

విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు

- **ఈఈ కామేష్**

గచ్చిబౌలి, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని ఈఈ కామేష్ అధికారులు, సిబ్బందికి సూచించారు. గురువారం చందానగర్, లింగంపల్లి, పటాన్‌చెరు తదితర ప్రాంతాల్లో ఆయన అధికారులు, సిబ్బందితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలను ఈఈ కామేష్ దృష్టికి తీసుకువచ్చారు. సిబ్బంది, అధికారులు నిరంతరం వినియోగదారులకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో ఎలక్ట్రికల్ డిపార్టుమెంట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వీహెచ్ కోర్ కమిటీ వైస్ చైర్మన్ రాంబాబు

త్వరలో దివ్యాంగుల పింఛన్‌దారుల సమావేశం

- **వీహెచ్ కోర్ కమిటీ వైస్ చైర్మన్ రాంబాబు**

గచ్చిబౌలి, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో త్వరలో దివ్యాంగుల పించన్‌దారుల సమావేశం జరగనుందని వీహెచ్ కోర్ కమిటీ వైస్ చైర్మన్ రాంబాబు తెలిపారు. చలో హైదరాబాద్ పేరిట నిర్వహించనున్న ఈ సమావేశానికి నియోజకవర్గం నుంచి భారీగా దివ్యాంగులు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. చందానగర్‌లోని అంబేద్కర్ కల్యాణ మండపంలో గురువారం దివ్యాంగుల పింఛన్ మహాగర్జన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో వృద్ధులు, వికలాంగులు, గీత, బీడీ కార్మికులు, ఒంటరి మహిళలకు చేయూతనిస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విజయ్‌కుమార్, ఫకీర్‌సాబ్, వెంకటరాజు, సాయిబాబా, రవీందర్‌రెడ్డి, ఆరీఫ్, రమేష్, వినోద్ పాల్గొన్నారు.

కనుల పండువగా పవిత్రోత్సవం

భెల్‌కాలనీ, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్‌లోని వేంకటేశ్వర, యోగేశ్వర స్వామి ఆలయంలో పవిత్రోత్సవ కార్యక్రమం కనుల పండువగా సాగింది. నాలుగు రోజులు జరిగే ఈ ఉత్సవాలను గురువారం ఆలయ ప్రధాన అర్చకుడు రామకృష్ణమాచార్యులు ప్రారంభించారు. అభిషేక తిరుమంజనం, స్వామివారికి నూతన వస్త్రధారణం, లక్షతులసి పూజ, యాగశాల ప్రవేశం ఇతర పూజలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు



వైద్య శిబిరంలో పాల్గొన్న నిర్వాహకులు, వైద్యులు

ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి: దేవేంద్రాచారి

భెల్‌కాలనీ, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని బీఆర్ఎస్ భారతీనగర్ డివిజన్ అధ్యక్షుడు దేవేంద్రాచారి సూచించారు. ఉషారాణి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బీహెచ్ఈఎల్ ఎంఐజీకాలనీ విద్యుత్‌నగర్ సొసైటీ కార్యాలయ ఆవరణలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. బీహెచ్ఈఎల్ విశ్రాంతి కార్మికులు, కాలనీవాసులు పాల్గొని వివిధ చికిత్సలు, పరీక్షలు చేయించుకున్నారు. సంపూర్ణ ఆరోగ్యానికి వ్యాయామం తప్పనిసరి అని దేవేంద్రాచారి సూచించారు. కార్యక్రమంలో కాలనీ సొసైటీ అధ్యక్షుడు అజీం, ఉషారాణి ట్రస్ట్ నిర్వాహకురాలు డా.ఉషా, సొసైటీ మేనేజింగ్ డైరెక్టర్లు, కాలనీవాసులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అవగాహన ఒప్పంద కార్యక్రమంలో మేజర్ జనరల్ అజయ్‌మిశ్రా, బ్రిగేడియర్ రాజీవ్ తదితరులు

'మాజీ సైనికులకు నగదు రహిత వైద్య సేవలు '


అల్వాల్, ఆగస్టు 7(ఆంధ్రజ్యోతి): తెలంగాణ, ఆంధ్రాసబ్ ఏరియా(టాసా) రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన మాజీ సైనికులకు, వారి కుటుంబసభ్యులకు నగదు రహిత వైద్య సేవలు అందించనున్నారు. స్పార్ష్ హాస్పిస్, రోటరీక్లబ్ ఆఫ్ బంజారాహిల్స్‌తో టాసా ఒప్పందం కుదుర్చుకుంది. గురువారం టాసా ప్రధాన కార్యాలయంలో ఎంవోయూ పత్రాలపై మేజర్ జనరల్ అజయ్‌మిశ్రా, బ్రిగేడియర్ రాజీవ్ సంతకాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఎంవోయూతో తెలుగు రాష్ట్రాల్లోని 2,80,749 మందికి పైగా ఉన్న మాజీ సైనికులకు, వారి కుటుంబసభ్యులకు వైద్య ఖర్చుల భారం తగ్గుతుందన్నారు. క్యాన్సర్‌తో బాధపడుతున్న ఎక్స్ సర్వీస్‌మెన్ కంట్రిబ్యూటరీ హెల్త్ స్కీమ్(ఈసీహెచ్ఎస్) లబ్ధిదారులకు నగదు రహిత చికిత్స అందించనున్నట్టు తెలిపారు.



ఐకియా వద్ద నిలిచిన వర్షపు నీరు



చందానగర్‌లో వాహనదారులకు సూచనలు చేస్తున్న ట్రాఫిక్ పోలీసులు



చందానగర్ జాతీయ రహదారిపై నిలిచిపోయిన వర్షపునీరు

కుండపోత వర్షం

- **రహదారులు జలమయం**
- **స్తంభించిన ట్రాఫిక్**

రాయదుర్గం/ గచ్చిబౌలి/ భెల్‌కాలనీ, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. ఆకాశానికి రంధ్రం పడిందా అన్న విధంగా కురిసిన వర్షానికి రోడ్లన్నీ చెరువులను తలపించాయి. రోడ్లపై భారీగా వరద నీరు నిలిచిపోవడంతో వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. రాయదుర్గం, గచ్చిబౌలి, కొండాపూర్, గౌలిదొడ్డి, నానక్‌రాంగూడ, మైండ్‌స్పేస్, ఐకియా, లింగంపల్లి, మియాపూర్, మదీనగూడ, మాదాపూర్, హైటెక్‌సిటీలోని కొన్ని ప్రాంతాల్లో మోకాళ్ల లోతు వరకు వర్షం నిలిచింది. వర్షం కారణంగా ట్రాఫిక్ స్తంభించింది. సాయంత్రం వేళ ఉద్యోగులు, విద్యార్థులు ఇంటికి వెళ్లే సమయం కావడంతో వారంతా ఇబ్బంది పడ్డారు. చందానగర్ జాతీయ రహదారిపై నీరు నిలవడంతో ట్రాఫిక్ అధికారులు సకాలంలో స్పందించి నీరు పోయేలా చర్యలు చేపట్టారు.



గచ్చిబౌలిలో స్తంభించిన ట్రాఫిక్



చెరువును తలపిస్తున్న లింగంపల్లి రోడ్డు







లింగంపల్లి, మజీదుబండ సమీపంలో చెరువులను తలపిస్తున్న రహదారులు

స్వదేశీ జ్ఞానాన్ని పునాదిగా గుర్తించాలి

- **గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ**

ఉస్మానియా యూనివర్సిటీ, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): స్వదేశీ జ్ఞానాన్ని అనుబంధంగా కాకుండా పునాదిగా గుర్తించాలని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలోని ఇంగ్లిష్, విదేశీ భాషల విశ్వవిద్యాలయం (ఇఫ్లూ) లో 'స్వదేశీ/గిరిజన సంఘాలు - పరిశోధన పద్ధతులను పునర్నిర్మించడం' అంశంపై మూడు రోజుల అంతర్జాతీయ సదస్సును గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ.. జాతీయ పరిశోధన, విధాన చర్చలలో గిరిజన జ్ఞానం, సంప్రదాయాలు, పర్యావరణ జ్ఞానాన్ని ప్రధాన స్రవంతిలోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. బిర్సా ముండా వంటి నాయకుల వారసత్వాన్ని, భారతదేశ సాంస్కృతిక, పర్యావరణ వారసత్వానికి గిరిజన సమాజాల విస్తృత సహకారాన్ని గుర్తించడంలో ప్రభుత్వం జాతీయ గౌరవ్ దివస్ నిర్వహించడాన్ని స్వాగతించారు. ఇఫ్లూ వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ ఎన్.నాగరాజు స్థానిక ప్రపంచ దృక్పథాల విద్యా ప్రాముఖ్యతను, విస్తృత పరిశోధన పర్యావరణ వ్యవస్థలో వారికి స్థలాన్ని సృష్టించాల్సిన అవసరాన్ని వివరించారు. సమావేశంలో సమ్మక్క సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ వై.ఎల్.శ్రీనివాస్, గౌరవ అతిథి ప్రొఫెసర్ దీపక్‌కుమార్ బెహెరా, కీనోట్ స్పీకర్ ప్రొఫెసర్ అమరేశ్వర్ గల్లా, రిజిస్ట్రార్ ఐ/సి ప్రొఫెసర్ హరిప్రసాద్, ప్రొక్టర్ శ్యామ్‌రావు రాథోడ్, స్కూల్ ఆఫ్ లిటరరీ స్టడీస్ డీన్ ప్రొఫెసర్ సోన్యా ఎం సాల్వే, కాన్ఫరెన్స్ కన్వీనర్ డాక్టర్ రాజునాయక్, ఇతర విశ్వవిద్యాలయ అధ్యాపకులు, పరిశోధనా పండితులు తదితరులు పాల్గొన్నారు.

అంటువ్యాధులు ప్రబలబకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

- **శేరిలింగంపల్లి ఎమ్మెల్యే గాంధీ**

హైదర్‌నగర్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ప్రజలకు సూచించారు. ఆల్విన్ కాలనీ డివిజన్‌లోని పలు కాలనీలో కార్పొరేటర్ వెంకటేష్, ఉపకమిషనర్ గంగాధర్, ఏఎంహెచ్ శ్రీనివాస్‌తో కలిసి జీహెచ్ఎంసీ మాన్‌సూన్ స్పెషల్ డ్రైవ్ పనులను ఎమ్మెల్యే గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ, ప్రజలు జీహెచ్ఎంసీ సిబ్బందికి సహకరించి చెత్తను తడి, పొడి చెత్తగా వేరు చేసి కార్మికులకు ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో జీహెచ్ఎంసీ ఈఈ గోవర్దన్‌గౌడ్, ఏఎంఓహెచ్ శ్రీనివాస్, నాయకులు జిల్లా గణేష్, కాశీనాథ్‌యాదవ్, కృష్ణారావు, శ్రీనివాస్, వెంకటేష్‌గౌడ్, చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.



కార్మికులకు పీపీఈ కిట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే గాంధీ

పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

గచ్చిబౌలి, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): పారిశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో జడ్సీ హేమంత్ బొర్గాడేతో కలిసి పారిశుధ్య, ఎంటమాలజీ కార్మికులు, సిబ్బందికి పీపీఈ కిట్లను గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి, శేరిలింగంపల్లి ప్రజారోగ్య అధికారి డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు రాజుయాదవ్, సత్యనారాయణ, రంగస్వామి, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఆంజనేయస్వామి వార్షికోత్సవం

చందానగర్, అగస్టు 7 (ఆంధ్రజ్యోతి): హఫీజ్‌పేట్ డివిజన్ శాంతినగర్‌లోని పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ తృతీయ వార్షికోత్సవ వేడుకలు వైభవంగా కొనసాగుతున్నాయి. గురువారం గణపతి పూజ, ఇతర పూజా కార్యాక్రమాలు నిర్వహించారు. అలయ వ్యవస్థాపకులు జైపాల్, రామచంద్రరాజు, అర్చకులు వేదాల భార్గవ నరసింహాచార్యులు, మిశ్రస్వామి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

చందానగర్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): చందానగర్ డివిజన్ శ్రీ సత్య ఎన్‌క్లేవ్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా పూర్ణచందర్‌రావు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడిగా డా. రాములు, జనరల్ సెక్రటరీగా సంతోష్‌కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా శ్రీకాంత్, కోశాధికారిగా శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులుగా జితేందర్, పూర్ణేశ్, శివప్రసాద్, మల్లేశ్వర్‌రావు, సలహాదారులుగా డా.రాకేష్ ఎన్నికయ్యారు.

మూడేళ్ల నిరీక్షణకు ముగింపు

- **ప్రారంభానికి మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ సిద్ధం**
- **రేపు ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభం**

హైదర్‌నగర్, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రజలు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ ఎట్టకేలకు ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. హైదర్‌నగర్ డివిజన్ అడ్డగుట్ట సొసైటీలో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మించి మూడు సంవత్సరాలు అవుతున్నప్పటికీ అనేక కారణాలతో వాయిదా పడుతూ వచ్చిన ఈ హాల్‌ను ఆదివారం పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, స్థానిక కార్పొరేటర్ నార్నె శ్రీనివాస్ ప్రారంభించనున్నారు.

సకల వసతులతో మల్టీపర్పస్..

కాలనీ వాసులు ఏదైనా శుభకార్యాలు, సమావేశాలు నిర్వహించుకోవాలంటే అనేక ఇబ్బందులకు గురికావాల్సి వస్తోంది. చుట్టుపక్కల ప్రాంతాల్లో ఎక్కడా లేని విధంగా అత్యాధునిక హంగులతో అడ్డగుట్ట సొసైటీలో సుమారు రూ.5.50కోట్లతో సుమారు 8వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ భవనం నిర్మించారు. సెల్లార్‌లో పార్కింగ్‌తో పాటు మొదటి, రెండో అంతస్తులో ఫంక్షన్ హాల్, మూడో అంతస్తులో ఇండోర్ స్టేడియాన్ని ఏర్పాటు చేశారు. లిఫ్ట్ సౌకర్యం సైతం కల్పించారు. శుభకార్యాలతో పాటు ఇండోర్ స్టేడియంలో ఆడుకునే సౌకర్యం కూడా అందుబాటులోకి తీసుకువచ్చారు. దాదాపు పనులు మొత్తం ప్రారంభమై మూడేళ్లు గడిచిన ప్రారంభానికి నోచుకోలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మాణం చేపట్టి పూర్తి చేశారు. అప్పట్లో మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా ప్రారంభిస్తారని హడావిడి చేసిన ప్రారంభం కాలేదు. అనంతరం ఎన్నికలు రావడం, ప్రభుత్వం మారడంతో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ ప్రారంభం వాయిదా పడుతూ వచ్చింది. ప్రస్తుతం ప్రారంభం కానుండడంతో కాలనీ వాసులతో చుట్టు పక్కల వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



ప్రారంభానికి సిద్ధమైన మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్

ఎన్నో ఏళ్ల కళ నెరవేరింది



మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ కోసం ఎన్నో ఎళ్లుగా ఎదురు చూస్తున్నాం. మూడేళ్ల తర్వాత ఎమ్మెల్యే గాంధీ చొరవతో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ ప్రజలకు అందుబాటులో రావడం సంతోషంగా ఉంది. ఇది సుమారు 30వేల మందికి ఉపయోగకరంగా ఉంటుంది. చిన్నచిన్న ఫంక్షన్లకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఇండోర్ గేమ్స్ సైతం ఏర్పాటు చేయడంతో ఆడుకునేందుకు. జిమ్‌కు ఉపయోగించుకోవచ్చు. దీని నిర్వహణ బాధ్యతలు కాలనీ అసోయేషన్‌కు అప్పగించాలి.

- వల్లభనేని సుబ్బారావు, వెస్ట్రన్ హిల్స్ అధ్యక్షుడు

ఫేక్ యూనివర్సిటీలతో జేఎన్‌టీయూ ఎంఓయూలా.!

- **జర్మన్-జేఎన్‌టీయూ ఎంఓయూలపై వాస్తవాలేమిటో..**
- **బహిరంగ పర్చాలని వర్సిటీ విద్యార్థి సంఘాల డిమాండ్**

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): జర్మనీలోని ఫేక్ యూనివర్సిటీలతో జేఎన్టీయూ ఎంఓయూ కుదుర్చుకుందంటూ అజ్ఞాత వ్యక్తుల నుంచి వర్సిటీ డైరెక్టర్లకు ఈ మెయిల్స్ రావడం క్యాంపస్‌లో గురవారం తీవ్ర కలకలం రేపింది. జర్మనీ ప్రభుత్వ గుర్తింపు లేదని ఆరోపణలు ఎదుర్కొంటున్న రౌట్లింగన్ యూనివర్సిటీతో జేఎన్‌టీయూ ఎంవోయూ కుదుర్చుకోవాల్సిన అవసరమేంటని విద్యార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఎంవోయూల గురించి వస్తున్న ఆరోపణలపై ఉన్నతాధికారులు స్పందించాలని విద్యార్థి సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. రౌట్లింగన్ యూనివర్సిటీతో ఎంఓయూ కోర్సుల్లో ఇటీవల అడ్మిషన్ పొందిన విద్యార్థులు, తల్లిదండ్రులు గురువారం జేఎన్‌టీయూకు వచ్చి పలు సందేహాలను లేవనెత్తారని, వారి అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత ఉపకులపతి కిషన్ కుమార్ రెడ్డిపై ఉందని అన్నారు. వర్సిటీ ఆచార్యులతో పాటు ప్రభుత్వ పెద్దలకు అగంతకుడి నుంచి ఈ-మెయిల్స్ రావడం, రౌట్లింగన్ వర్సిటీ ఫేక్ విద్యాసంస్థ అని ప్రచారం కావడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు భయాందోళనలకు గురవుతున్నారని విద్యార్థి సంఘాల నాయకులు తెలిపారు. ఈ మెయిల్స్‌లోని సమాచారం సరైనది కానిపక్షంలో విశ్వ విద్యాలయంపై తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు విద్యార్థి సంఘాల ప్రతినిధులు రాహుల్ నాయక్, సాగర్, భానుప్రకాష్, ఎర్రవల్లి జగన్, దిలీప్ తదితరులు వీసీ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.



మాట్లాడతున్న కమిషనర్ కర్ణన్

ప్రాజెక్టుల డిజైన్లు సొంతంగా రూపొందించండి

- **జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్‌వీ కర్ణన్**

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): ప్రాజెక్టుల డిజైన్లను సొంతంగా రూపొందించండని, ప్రైవేట్ కన్సల్టెంట్లపై ఆధారపడొద్దని జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్ అధికారులను ఆదేశించారు. గ్రేటర్‌లో మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన హెచ్-సిటీ, ఎస్ఎన్‌డీపీ ఫేజ్-2 పనులు వేగవంతం చేయాలని అన్నారు. ఆయా ప్రాజెక్ట్‌లకు సంబంధించిన భూసేకరణపై సంబంధిత అధికారులతో గురువారం కమిషనర్ సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టుల ప్రస్తుత పురోగతి, భూసేకరణ వ్యయం, యుటిలిటీల మార్పులో సవాళ్లు, క్షేత్రస్థాయి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యల పరిష్కారం, సవాళ్లను అధిగమించేందుకు వారానికి ఒకసారి జోనల్ స్థాయిలో పట్టణ ప్రణాళిక, ఇంజనీరింగ్ అధికారులతో జోనల్ కమిషనర్ల సమీక్షా సమావేశం ఉంటుందన్నారు. ఐఐటీ, ఎన్ఐటీ వంటి ప్రతిష్టాత్మక సంస్థల్లో ప్రత్యేక కోర్సులు చదవి, జీహెచ్ఎంసీలో ఇంజనీర్లుగా విధులు నిర్వర్తిస్తోన్న వారిని గుర్తించి ప్రాజెక్టు డిజైన్‌లో భాగస్వాములను చేయాలని చీఫ్ ఇంజనీర్ (అడ్మిన్)ను ఆదేశించారు.



ప్రొ. జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ప్రెస్ అకాడమి మాజీ చైర్మన్ అల్లం నారాయణ తదితరులు

తెలంగాణ స్వాప్నికుడు ప్రొ.జయశంకర్

- **మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ**

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 7 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ కోసం జీవితాంతం పోరాడిన ఏకైక ఉద్యమ నాయకుడు ప్రొ. జయశంకర్ అని మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ కొనియాడారు. తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొ..జయశంకర్ 91వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రొ. జయశంకర్ అనంతర తెలంగాణ అనే అంశంపై నారాయణ ప్రసంగించారు. గత ప్రభుత్వం ధర్నాచౌక్‌ను ఎత్తివేసి ప్రజాస్వామిక గొంతులను నొక్కిందని ఆయన విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా అటు అమరవీరుల స్తూపం, ఇటు అంబేడ్కర్ విగ్రహాన్ని సందర్శించకుండా తాళాలు వేసి తన నిరంకుశ ధోరణిని చాటుకుంటోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేక తెలంగాణలోనూ విద్య, వైద్యం, సినిమా, ఇతర రంగాల్లో ఆంధ్రా వాళ్ల పెత్తనమే కొనసాగుతోందని విమర్శించారు. సామాజిక తెలంగాణ సాధించినప్పుడే ప్రొ. జయశంకర్‌కు నిజమైన నివాళి అన్నారు. తెలంగాణ ఉద్యమానికి భావజాల సంపదను ప్రొ జయశంకర్ చేకుర్చారని యూనివర్సిటీ ఉపకులపతి ఘంటా చక్రపాణి అన్నారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్, డా.విజయాకృష్ణారెడ్డి, పాల్గొన్నారు.